# టుడే వినోదం



## రెహమాన్ డప్పు.. రామ్ చరణ్ స్టెప్పు.. మోత మోగడమే




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం నటిస్తున్న చిత్రం పెద్ది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఇక ఈ సినిమాలో చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ఫస్ట్ షాట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు సినిమాపై ఒక్కసారిగా అంచనాలను రెట్టింపు చేశాయి. ప్రస్తుతం పెద్ది షూటింగ్ శరవేగంగా జరుగుతుందివినాయక చవితి సందర్భంగా పెద్ది చిత్రబృందం అభిమానులకు ఒక అద్భుతమైన అప్డేట్ ను అందించింది. నేటి నుంచి సాంగ్ షూటింగ్ మొదలుకానున్నట్లు టీమ్ మొత్తం కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ చెప్పుకొచ్చింది. ఈ సాంగ్ కు జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నాడు. వీరిద్దరి కాంబోకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. మాస్ స్టెప్స్ తో జానీ మాస్టర్ అదరగొట్టేస్తాడు. ఇక చరణ్ ఎనర్జీ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.అందుతున్న సమాచారం ప్రకారం హీరో ఎంట్రీ సాంగ్ ఇది అని తెలుస్తుంది. మైసూర్ లో మొదలైన ఈ సాంగ్ లో దాదాపు 1000 మందికి పైగా డ్యాన్సర్లు పాల్గొంటున్నారు. ఇక ఇవన్నీ ఒక ఎత్తు అయితే ఈ సినిమాకు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. రెహమాన్ డప్పు.. రామ్ చరణ్ స్టెప్పు కలిస్తే థియేటర్ లో మోత మోగడమే. ఇకపోతే పెద్ది వచ్చే ఏడాది మార్చి 27 న రిలీజ్ కానుంది. మరి ఈ సినిమాతో చరణ్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

## ‘బాహుబలి ది ఎపిక్’కు కొత్త నిర్వచనం...




జానపద కథలకు కాలం చెల్లింది అన్న సెంటిమెంట్ ను తుడిచేస్తూ తెలుగునాట ‘బాహుబలి’ సిరీస్ తో ఘనవిజయం సాధించారు దర్శకధీర రాజమౌళి . 2015 జూలై 10వ తేదీన ‘బాహుబలి–ద బిగినింగ్’ విడుదల కాగా, 2017 ఏప్రిల్ 28న ‘బాహుబలి–ద కంక్లూజన్’ జనం ముందు నిలచింది. మొదటి భాగం 650 కోట్లకు పైగా వసూళ్ళు చూస్తే, రెండో భాగం మన దేశంలోనే తొలిసారి వెయ్యి కోట్లు చూసిన చిత్రంగా నిలచింది. అంతటి ఘన చరిత్రను సొంతం చేసుకున్న ‘బాహుబలి’ సిరీస్ ను ఇప్పుడు ఒక్కటిగా చేసి ‘బాహుబలి– ది ఎపిక్’ ను రూపొందించారు. ఈ చిత్రాన్ని అక్టోబర్ 31న విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించిన టీజర్ రాగానే మరోమారు ప్రేక్షకులను అలరిస్తూ ఉండడం విశేషంగా మారింది.బాహుబలి–1’ను అప్పట్లో పదేళ్ళు పూర్తయిన సందర్భంగా రీ–రిలీజ్ చేస్తారని వినిపించింది. అయితే మేకర్స్ ఆ ప్రతిపాదనను మానుకొని, రెండు భాగాలను కలిపి ఒకటిగా చేసి రిలీజ్ చేయాలని నిర్ణయించారు. తత్ఫలితంగానే ‘బాహుబలి– ది ఎపిక్’ రూపొందింది. అయితే ఈ సినిమాను రీ–రిలీజ్ అనరాదని మేకర్స్ కోరుతున్నారు. ఎందుకంటే గతంలో ఎన్నో సినిమాలు మళ్ళీ మళ్ళీ ప్రేక్షకులను పలకరించాయి. వాటిని ‘రీ–రిలీజ్’ అనవచ్చు. కానీ, రెండు సినిమాలను కలిపి ఒక చిత్రంగా రూపొందించిన ప్రయత్నాన్ని రీ–రిలీజ్ అనలేమని నిర్మాతలు, దర్శకుడు అంటున్నారు.‘బాహుబలి’ మొదటి భాగం 158 నిమిషాల పాటు సాగుతుంది. అంటే రెండు గంటల 38 నిమిషాల సమయం అన్న మాట! ఇక రెండో భాగం 171 నిమిషాల ప్రదర్శనా సమయంతో తెరకెక్కింది. 2 గంటల 51 నిమిషాల వ్యవధి ! రెండు చిత్రాలను కలిపితే 5 గంటల 29 నిమిషాలు అవుతుంది. ఈ రెండు చిత్రాలను కంటిన్యూగా ఓటీటీలో చూసి ఆనందించిన ప్రేక్షకులూ ఉన్నారు. ఇప్పుడు అంత సమయాన్ని కాకుండా కుదించి ‘బాహుబలి– ది ఎపిక్’ రూపొందించారు. ప్రేక్షకులు ఇప్పటికే చూసిన దానిని కాకుండా, వారికి కొత్త అనుభూతిని కలిగించేలా ‘బాహుబలి– ది ఎపిక్’ను రూపొందించినట్లు రాజమౌళి తెలిపారు. అంటే ఈ రెండు చిత్రాలలోనూ లేని సీన్స్ తో ‘ది ఎపిక్’ను రూపొందించారన్న మాట. అక్టోబర్ 31వ తేదీన ‘బాహుబలి– ది ఎపిక్’ మూవీ ఐమాక్స్, 4డీఎక్స్, డి–బాక్స్, ఈపీఐక్యూ, డాల్బీ సినిమా – ఫార్మాట్స్ లో విడుదల కానుంది. కావున, ‘బాహుబలి– ది ఎపిక్ ‘ను రీ–రిలీజ్ అనలేం. ‘బాహుబలి– ది ఎపిక్’ కూడా మ్యాజిక్ చేస్తుందేమో చూడాలి.

## ఘాటీ సినిమాకు అదే మైనస్ కానుందా..




లేడి సూపర్ స్టార్ అనుష్క శెట్టి ఎప్పుడెప్పుడు మళ్లీ వెండితెరపై కనిపిస్తుందా అని అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న విషయం తెల్సిందే. రెండేళ్ల క్రితం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందకు వచ్చిన స్వీటీ.. మళ్లీ ఇప్పుడు ఘాటీ సినిమాతో ప్రేక్షకుల ముందకు రానుంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్ టైన్మెంట్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇక ఈ సినిమాలో విక్రమ్ ప్రభు హీరోగా నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అన్నీ బావుండి ఉంటే ఈపాటికే ఘాటీ రిలీజ్ అయ్యి ఉండేది. కానీ, కొన్ని కారణాల వలన ఈ సినిమా సెప్టెంబర్ 5 కి వాయిదా పడింది. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు.అయితే ఇక్కడే పెద్ద సమస్య వచ్చింది. ప్రమోషన్స్ లో స్వీటీ పాల్గొనడం లేదు. ఈ విషయాన్ని నిర్మాత రాజీవ్ రెడ్డి ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. సినిమా ఒప్పుకున్నప్పుడే తాను ప్రమోషన్స్ కు రాను అని చెప్పిందని, దానికి అంగీకరించే తాము ఈ సినిమాను మొదలుపెట్టినట్లు తెలిపాడు. నిజం చెప్పాలంటే స్వీటీ చేసిన ఈ పనే సినిమాకు మైనస్ అయ్యేలా ఉందని సోషల్ మీడియాలో చర్చలు మొదలయ్యాయి.

## ఏడు అడుగుల దిశగా నివేద పేతురాజ్




%తెలుగు, తమిళ భాషల్లో పలు చిత్రాలలో నాయికగా నటించిన నివేదా పెతురాజ్ త్వరలో పెళ్ళిపీటలు ఎక్కబోతోంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా తెలియచేసింది. సోషల్ మీడియాలో కాబోయే భర్తతో సన్నిహితంగా ఉన్న ఫోటోలను నివేదా పేతురాజ్ షేర్ చేసింది. అతని పేరు రాజ్ హిత్ ఇబ్రాన్. దుబాయ్ లో బిజినెస్ మ్యాన్. కొన్నేళ్ళుగా వీరి మధ్య స్నేహం కొనసాగుతోంది. ఇప్పటికే నిశ్చితార్థం కూడా అయిపోయిందని తెలుస్తోంది. ఈ యేడాది చివరిలోగా వీరి పెళ్ళి జరుగుతుందని సమాచారం.తమిళనాడులోని మధురైలో 1990లో జన్మించిన నివేదా పేతురాజ్ పదకొండేళ్ళ వయసులో తండ్రి ఉద్యోగ రీత్యా దుబాయ్ కు వెళ్ళిపోయింది. అక్కడే ఉన్నత విద్య అభ్యసించింది. ఎడిన్ బర్గ్ లో మేనేజ్ మెంట్ లో డిగ్రీ పట్టా పట్టాపుచ్చుకున్న నివేదా, మిస్ ఇండియా వరల్డ్ వైడ్ 2015లో మిస్ ఇండియా యు.ఎ.ఇ. కిరీటాన్ని అందుకుంది. ఆ తర్వాత చిత్రసీమలోకి అడుగుపెట్టిన ఆమె తమిళంలో ‘ఒరు నాల్ కూతు’ లో మొదట నటించింది. ‘మెంటల్ మదిలో’ చిత్రంతో 2017లో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. %తమిళ సినిమా రంగంలో ఉన్నప్పుడు ఇప్పటి తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయ్ నిధి స్టాలిన్ తో నివేద ప్రేమ వ్యవహారం నడిపిందనే పుకార్లు వచ్చాయి. దాన్ని ఆమె తీవ్రంగా ఖండించింది.

## వరల్డ్స్ టాప్ యాక్షన్ థ్రిల్లర్..

## ట్రైలర్ వచ్చేసింది! జీవితంలో చూసి ఉండరు.. ఈసారి అంతకుమించి




ప్రపంచ ప్రేక్షకులు ఎంతో ఈగర్లీగా ఎదురు చూస్తున్న ట్రైలర్ రానే వచ్చింది. 2023లో అనామకంగా థియేటర్లలోకి వచ్చి వరల్డ్ సినిమాను ముఖ్యంగా యాక్షన్ లవర్స్ కు ఫుల్ కిక్ ఇచ్చి కలకాలం గుర్తుండి పోయేలా ఎంటర్టైన్ చేసిన చిత్రం సిసు . హాలీవుడ్ చిత్రాలను తోసి మరి ఆల్టైమ్ టాప్ నాచ్ యాక్షన్ చిత్రాల్లో ప్రథమ స్థానంలో నిలిచింది ఈ ఫిన్లాండ్ మూవీ.జోర్మా టోమిలా హీరోగా నటించిన ఈ సినిమాకు జల్మారి హెలాండర్ రచన, దర్శకత్వం చేశారు. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్ సిసు రోడ్ టు రివేంజ్ తెరకెక్కింది. ఇందులోనూ జల్మారి మెయిన్ లీడ్గా నటించగా కొత్తగా అవతార్ విలన్ స్టీఫెన్ లాంగ్ , రిచర్డ్ బ్రేక్ ఈ మూవీకి జత కలిశారు.రిటైర్డ్ మిలటరీ వ్యక్తి అయిన హీరో తన భూమిలో దొరికిన బంగారంలో కొద్ది మొత్తాన్ని నగరానికి తీసుకెళుతున్న సమయంలో నాజీలు వెంటపడడం, దానిని దక్కించుకునే ప్రయత్నం చేయగా హీరో వారందరినీ ఎదిరించి తన బంగారంలో అనువంత కూడా వారికి చిక్కకుండా అడ్డొచ్చిన ప్రతి ఒక్కరి అంతు చూసి సిటీలోని బ్యాంకు వరకు ఎలా చేరుకున్నాడనే పాయింట్తో ముగించారు.

